నమస్తే తెలంగాణ
జనగామ
3 | ఆదివారం 2 జూన్ 2024 | JANAGAON

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హనుమకొండ కలెక్టరేట్ వద్ద విద్యుద్దీపాల వెలుగుల్లో మెరిసిపోతున్న కాకతీయ కళాతోరణం

ఆవిర్భావ వేడుకకు వేళాయె..

విద్యుద్దీపాలతో కార్యాలయాలు ముస్తాబు

జాతీయజెండా ఆవిష్కరించనున్న కలెక్టర్లు

రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకకు సర్వం సిద్ధమైంది. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఉమ్మడి వరంగల్‌లోని అన్ని జిల్లాల్లో ఏర్పాట్లుచేశారు. ఈ సందర్భంగా సమీకృత కలెక్టరేట్ భవనాలతో పలు ప్రభుత్వ కార్యాలయాలను విద్యుద్దీపాలతో అలంకరించారు. అలాగే ఉదయం 9గంటలకు ఎక్కడికక్కడ కలెక్టర్లు జాతీయ జెండాను ఆవిష్కరించనుండగా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది.

- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్

విద్యుత్ వెలుగుల్లో ఏటూరునాగారంలోని ఐటీడీఏ ఆఫీస్

కాంతులీనుతున్న జనగామ సమీకృత కలెక్టరేట్

పోస్టుకార్డులతో బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు

లోగో మార్చడం సరికాదు

హనుమకొండ, జూన్ 1 : తెలంగాణ రాష్ట్ర లోగోను మార్చడం సరైంది కాదని బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకుడు నయూమొద్దీన్ అన్నారు. శనివారం బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో లోగోను మార్చొద్దని రాసిన పోస్ట్ కార్డులను సీఎం రేవంత్‌రెడ్డికి పంపించారు. కార్యక్రమంలో ఇస్మాయిల్, తస్లీమ్ యాకూబ్, ఆరిఫ్, రఘు, ఇంతియాజ్, గౌస్ ఖాన్, ఆసిలిన్ పాల్గొన్నారు.

కేయూ మొదటి గేట్ వద్ద ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు

కళా తోరణాన్ని తొలగిస్తే ఊరుకోం..

- కేయూ మొదటి గేటు వద్ద బీఆర్ఎస్వీ ఆందోళన
- సీఎం దిష్టిబొమ్మ దహనానికి ప్రయత్నం.. అడ్డుకున్న పోలీసులు

హనుమకొండ చౌరస్తా, జూన్ 1 : కాకతీయ కళా తోరణాన్ని రాజముద్ర నుంచి తొలగించడాన్ని వ్యతిరేకిస్తూ కేయూ మొదటి గేటు వద్ద బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనానికి ప్రయత్నించగా, పోలీసులు అడ్డుకున్నారు. బీఆర్ఎస్వీ కేయూ అధ్యక్షుడు భైరపాక ప్రశాంత్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల శరత్ చంద్ర మాట్లాడుతూ.. తెలంగాణ రాజముద్రలో కాకతీయ తోరణం తొలగించడం ఈ ప్రాంత ప్రజలను అవమానించడమేనని, కళా తోరణానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందని, చరిత్ర తెలియకుండా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడితే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. కేసీఆర్ మీద ద్వేషంతో ఆయన ఆనవాళ్లు లేకుండా చేయాలనే అవివేకంతో కాకతీయ తోరణం జోలికి వస్తే, యూనివర్సిటీ వేదికగా ఉద్యమం చేస్తామని స్పష్టంచేశారు. జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు స్పందించకుంటే త్వరలోనే వారి ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు.బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి సంగని సూర్యకిరణ్, అర్బన్, రూరల్ కో ఆర్డినేటర్లు గండ్రకోట రాకేశ్‌యాదవ్, పిల్లల నాగరాజ్, కలకోట్ల సుమన్, గొల్లపల్లి వీరస్వామి, అర్షం మధుకర్, నాయకులు పస్తం అనిల్, కల్యాణ్, చిర్రా ప్రకాశ్, రాకేశ్ పాల్గొన్నారు.

అమరులకు ఘన నివాళి

- గన్‌పార్క్‌వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ
- పాల్గొన్న ఉమ్మడి జిల్లా నాయకులు

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం హైదరాబాద్‌లోని గన్‌పార్క్ వద్ద ఉన్న అమర వీరుల స్తూపం వద్ద నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీలో ఉమ్మడి జిల్లా నేతలు పాల్గొన్నారు. ఎంపీలు మాలోత్ కవిత, వద్దిరాజు రవిచంద్ర, మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, ఎమ్మెల్సీలు సత్యవతిరాథోడ్, సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్‌భాస్కర్, తాటికొండ రాజయ్య, గండ్ర వెంకటరమణారెడ్డి, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, నన్నపునేని నరేందర్, తదితరులు పాల్గొని అమరవీరులకు నివాళులర్పించారు.

- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్

కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న హరీశ్‌రావు, ఎర్రబెల్లి, సత్యవతి, కవిత, సిరికొండ, బండా ప్రకాశ్, బోయినపల్లి వినోద్‌కుమార్, రాజయ్య

కొవ్వొత్తితో ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, నన్నపునేని నరేందర్

కొవ్వొత్తితో ర్యాలీగా వస్తున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న దాస్యం వినయ్‌భాస్కర్, బీఆర్ఎస్ శ్రేణులు